ఐరాస అధికార భాషల్లో 'అరబిక్'ను ఎప్పుడు చేర్చారు?

గ్రూప్స్, కోర్టు పరీక్షల ప్రత్యేకం

- మొదటి అంతర్జాతీయ సంస్థ నానాజాతి సంస్థ (లీగ్ ఆఫ్ నేషన్స్)ను 1920, జనవరి 10న స్థాపించారు.
- స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో ఉన్న దీని ప్రధాన కార్యాలయం రద్దయ్యింది.
- రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ప్రపంచ దేశాల మధ్య శాంతిని పరిరక్షించడం, మైత్రిని పెంపొందించడం వంటి లక్ష్యాల సాధనకు ఐరాసను ఏర్పాటు చేశారు.

ప్రాథమిక సమాచారం

- 1945, అక్టోబర్ 24న ఐక్యరాజ్య సమితి ఏర్పడింది. ఇందులో 193 సభ్య దేశాలు ఉన్నాయి. దక్షిణ సూడాన్ చివరగా చేరింది.
- ఐరాస ప్రధాన కార్యాలయం న్యూయార్క్‌లో ఉంది.
- ఐరాస చార్టర్‌లో 19 అధ్యాయాలు, 111 నిబంధనలు ఉన్నాయి.
- అధికార భాషలు ఆరు. ఇంగ్లిష్, చైనీస్, స్పానిష్, రష్యన్, ఫ్రెంచ్, అరబిక్. 1973 నుంచి అరబిక్‌ను ఆరో భాషగా చేర్చారు.
- రెండు ఆలీవ్ కొమ్మల మధ్యలో ప్రపంచ పటం ఐరాస చిహ్నంగా ఉంది. ఐదు వృత్తాలు ఐదు శాశ్వత సభ్య దేశాలను సూచిస్తాయి.
- లింకన్ లెన్డ్‌క్విస్ట్ నాయకత్వంలో తయారు చేశారు. 1946, డిసెంబర్ 7న ఆమోదించారు.
- ఐరాస పతాకం లేత నీలం, తెలుపు రంగులో ఉండి మధ్యలో శ్వేతవర్ణం రెండు ఆలీవ్ కొమ్మలతో ఉంటుంది. పొడవు, వెడల్పు నిష్పత్తి 3:2. దీన్ని 1947, అక్టోబర్ 20న ఆమోదించారు.
- 1948, డిసెంబర్ 10న ఐరాస మానవ హక్కుల ప్రకటన చేసింది.
- అప్పటి అమెరికా అధ్యక్షుడు డి.రూజ్‌వెల్ట్ యూఎన్‌వో అనే పదాన్ని సూచించారు.
- తైవాన్, వాటికన్ సిటీ దేశాలు ఐరాసలో సభ్యత్వం కలిగి లేవు. వాటికన్ సిటీ శాశ్వత పరిశీలక హోదా కలిగి ఉంది.
- లండన్‌లోని మెథడిస్ట్ సెంట్రల్ హాల్‌లో 1946, జనవరి 10న ఐరాస తొలి సమావేశం నిర్వహించారు. ప్రారంభంలో సభ్య దేశాల సంఖ్య 51. 51వ సభ్య దేశంగా పోలెండ్ యూఎన్ చార్టర్‌పై సమావేశానంతరం సంతకం చేసింది.
- ఐరాస భద్రతామండలిలో తాత్కాలిక సభ్య దేశాలుగా భారత్‌తో పాటు ఐర్లాండ్, నార్వే, మెక్సికో కూడా ఎన్నికయ్యాయి. 1-1-2021 నుంచి అమల్లోకి వచ్చాయి.
- ఐరాసకు అధికార గీతం లేదు. కానీ పొగడుతూ డబ్ల్యూహెచ్ ఆడిన్ రాసిన గీతానికి స్పెయిన్ దేశానికి చెందిన ఫ్యాబ్లో కరోన్స్ 1971లో తొలిసారి సంగీతం సమకూర్చారు.
- ఐక్యరాజ్య సమితి శాంతి సైన్యాన్ని 'బ్లూ ఆర్మీ' అంటారు.జపాన్ రాజధాని టోక్యోలో 1973 లో ఐరాస విశ్వవిద్యాలయాన్ని స్థాపించారు.

ప్రధాన విభాగాలు

- ఆరు ప్రధాన విభాగాల సమన్వయంతో పనిచేస్తుంది.
  1. సాధారణ సభ 2. భద్రతా మండలి
  3. ఆర్థిక సామాజిక మండలి
  4. ధర్మ కర్తృత్వ మండలి
  5. అంతర్జాతీయ న్యాయస్థానం
  6. సచివాలయం

సాధారణ సభ

- ఐరాసలో సభ్యత్వం ఉన్న అన్ని దేశాలకు ఇందులో సభ్యత్వం ఉంది.
- ప్రతి దేశం ఈ సభకు ఐదు మంది ప్రతినిధులను పంపుతుంది. కానీ ఒకే ఓటు హక్కు ఉంటుంది.
- యూఎన్‌వోలో లేని సభ్య దేశాలకు పరిశీలన రాజ్య హోదా ఇస్తుంది. దీని అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడికి ఒక సంవత్సరం కాలపరిమితి ఉంటుంది.

విధులు

- సాధారణంగా సెప్టెంబర్‌లో సంవత్సరానికి ఒక సారి సమావేశం అవుతుంది.
- నూతన దేశాలకు సభ్యత్వం కల్పించడం.
- భద్రతా మండలికి 10 తాత్కాలిక సభ్య దేశాలను ఎన్నుకోవడం.
- యూఎన్‌వో బడ్జెట్‌ను ఆమోదించడం.
- మొదటి సాధారణ సభ సమావేశం 1948, జనవరి 10న లండన్‌లో జరిగింది.
- కామెరూన్ దేశాధ్యక్షుడు ఫిలియన్ యంగ్ 79వ సాధారణ సభకు అధ్యక్షత వహించారు.

భద్రతా మండలి

- ఇది ఐరాసలో కీలక విభాగం. ఇందులో 15 సభ్యదేశాలు ఉంటాయి. ఐదు దేశాలకు శాశ్వత సభ్యత్వంతో పాటు వీటో హక్కు ఉంటుంది.
- ప్రారంభంలో ఇందులో 11 దేశాలకే సభ్యత్వం ఉండేది. 1965లో 15కు పెంచారు.
- ప్రస్తుతం అమెరికా, రష్యా, చైనా, బ్రిటన్, ఫ్రాన్స్ దేశాలకు శాశ్వత సభ్యత్వం, వీటో అధికారం ఉంది.
- 2024 భద్రతా మండలిలో బల్గేరియా, ఈక్వెడార్, గయానా, జపాన్, మాల్టా, మొజాంబిక్, సియెర్రా లియోన్, స్లోవేనియా, సౌత్ కొరియా, స్విట్జర్లాండ్ తాత్కాలిక సభ్యదేశాలుగా ఉన్నాయి. వీటికి రెండేళ్ల కాలపరిమితి ఉంటుంది.

విధులు

- శాంతి పరిరక్షణ చర్యలు చేపట్టడం
- సభ్యదేశాల మధ్య వివాదాలు పరిష్కరించడం
- నూతన సభ్యుల ప్రవేశం, ప్రధాన కార్యదర్శి ఇతర నియామకాలకు సాధారణ సభకు సిఫారసు చేయడం.
- ప్రపంచ శాంతి పరిరక్షణలో భాగంలో 1988లో భద్రతా మండలికి నోబెల్ శాంతి బహుమతి లభించింది.
- భద్రతా మండలిలో భారత్ మొదటిసారి 1953లో అధ్యక్షత వహించింది.

ఆర్థిక, సామాజిక మండలి

- దీని ప్రధాన కార్యాలయం న్యూయార్క్‌లో ఉంది.
- ఆర్థిక సామాజిక మండలిలో 54 దేశాలకు సభ్యత్వం ఉంటుంది. 2/3వ వంతు మెజార్టీతో సాధారణ సభలో ఎన్నికై మూడు సంవత్సరాలు పదవిలో కొనసాగుతాయి. ప్రతి సంవత్సరం 1/3 వంతు పదవీ విరమణ చేస్తాయి.
- ఈ మండలి రెండు సంవత్సరాలకు ఒకసారి సమావేశం అవుతుంది.

విధులు

- ఐరాస దాని అనుబంధ సంస్థల మధ్య సామాజిక, ఆర్థిక అంశాల్లో సమన్వయం కోసం కృషి చేయడం ఈ మండలి ముఖ్య విధి.
- ఇందుకోసం ప్రపంచ వ్యాప్తంగా ఐదు ప్రాంతీయ కమిషన్లను ఏర్పాటు చేసింది. అవి..
- ఆసియా పసిఫిక్ కమిషన్- బ్యాంకాక్ (థాయ్‌లాండ్)
- వెస్టర్న్ ఆసియా ఎకనామిక్ కమిషన్- బీరుట్ (లెబనాన్)
- యూరప్ ఎకనామిక్ కమిషన్- జెనీవా (స్విట్జర్లాండ్)

- లాటిన్ అమెరికా, కరేబియన్ ఎకనామిక్ కమిషన్- శాంటియాగో (చిలీ)
- ఆఫ్రికా ఎకనామిక్ కమిషన్- అడ్డిస్ అబాబా

ధర్మకర్తృత్వ మండలి

విధులు

- వలస పాలన కింద ఉన్న దేశాల హక్కులు, భూభాగాలను రక్షించి అవి స్వాతంత్ర్యం పొందేందుకు, స్వపరిపాలన ఏర్పాటు చేసుకొనేందుకు కృషి చేయడం ఈ మండలి ప్రధాన విధి.
- ఐరాస ఏర్పడినప్పుడు ఈ మండలి ప్రాధాన్యం ఎక్కువగా ఉండేది. దీని కృషి ఫలితంగానే అనేక దేశాలు స్వాతంత్ర్యం పొందాయి.
- నేడు ప్రపంచంలో అన్ని దేశాల్లో స్వపరిపాలన ఉండటంతో ఈ విభాగం ప్రాధాన్యం తగ్గింది.

అంతర్జాతీయ న్యాయస్థానం

- దీని ప్రధాన కార్యాలయం ది హేగ్ (నెదర్లాండ్స్)లో ఉంది.
- ప్రధాన కార్యాలయం న్యూయార్క్ బయట ఉండటం ఏకైక ప్రత్యేకత.
- యూఎన్ చార్టర్‌లో ఒక భాగంగా దీన్ని ఏర్పాటు చేశారు.

విధులు

- సభ్యదేశాలు, అంతర్జాతీయ సంస్థల మధ్య తలెత్తే వివాదాలను పరిష్కరించడం
- సాధారణ సభకు, భద్రతా మండలికి ఇతర సంస్థలకు సలహాలివ్వడం

నిర్మాణం

- అధ్యక్షుడు ఉంటాడు. పదవీ కాలం మూడు సంవత్సరాలు.
- ఉపాధ్యక్షుడి పదవీ కాలం కూడా మూడు సంవత్సరాలే.
- న్యాయమూర్తుల సంఖ్య 15. వీరి పదవీ కాలం 9 సంవత్సరాలు. వీరిని సాధారణ సభ, భద్రతా మండలి ఎన్నుకుంటుంది. ప్రతి మూడు సంవత్సరాలకొకసారి 1/3 వంతు పదవీ విరమణ చేస్తారు.
- అంతర్జాతీయ న్యాయస్థానంలో తీర్పు మెజార్టీ (కోరం+1) ప్రకారం ఇస్తారు. ఈ తీర్పుపై అప్పీలుకు అవకాశం లేదు.
- ఇంగ్లిష్, ఫ్రెంచ్ అంతర్జాతీయ న్యాయస్థాన అధికార భాషలుగా ఉన్నాయి.

సచివాలయం

- ఐరాస విభాగాల మధ్య సమన్వయం, పర్యవేక్షణ ఈ విభాగం ముఖ్య విధి.
- దీని ప్రధాన కార్యాలయం న్యూయార్క్‌లో ఉంది.

నిర్మాణం

- ఈ విభాగం విధుల నిర్వహణ కోసం భద్రతా మండలి సిఫారసు మేరకు సాధారణ సభ ఒక సెక్రటరీ జనరల్ పదవిని 1997లో ఏర్పాటు చేశారు. వీరి పదవీకాలం ఐదు సంవత్సరాలు.

ఐరాస ఆధ్వర్యంలోని అభివృద్ధి సంస్థలు/కార్యక్రమాలు

- ఐక్యరాజ్య సమితిలోని జనరల్ అసెంబ్లీ పర్యవేక్షణలో పరిశోధన అభివృద్ధి, సంక్షేమం, వర్తకం, శాంతి, జనాభా వంటి విషయాల్లో సభ్య దేశాలను ప్రపంచ భాగస్వాములుగా చేయడానికి ఐరాస కొన్ని ప్రత్యేక సంస్థలు/కార్యక్రమాలు ప్రారంభించింది. ఆ వివరాలు..

యునిసెఫ్

- యునిసెఫ్‌ను 1946లో ఏర్పాటు చేశారు. దీని ప్రధాన కార్యాలయం న్యూయార్క్‌లో ఉంది.
- శిశు ఆరోగ్య పరిరక్షణ కోసం తక్కువ అభివృద్ధి చెందిన దేశాలకు సాయపడటం దీని ప్రధాన ఉద్దేశం.

యూఎన్ హైకమిషనర్ ఫర్ రెఫ్యూజీస్

- ఇది 1950లో ఏర్పాటైంది.
- దీని ప్రధాన కార్యాలయం జెనీవాలో ఉంది.
- శరణార్థులకు సాయమందించి, పునరావాసం కల్పించడం దీని ప్రధాన ఉద్దేశం.

వరల్డ్ ఫుడ్ ప్రోగ్రామ్స్

- దీన్ని 1961లో ఏర్పాటు చేశారు. రోమ్‌లో దీని ప్రధాన కార్యాలయం ఉంది.
- దీని ప్రధాన ఉద్దేశం: ప్రకృతి వైపరీత్యాలు, కరువులు సంభవించినప్పుడు, బాధితులకు ఆహారమందించి సహాయ కార్యక్రమాలు చేపట్టడం.

యూఎన్ కాన్ఫరెన్స్ ఆన్ ట్రేడ్ అండ్ డెవలప్‌మెంట్

- 1964లో దీన్ని ఏర్పాటు చేశారు.
- జెనీవాలో ప్రధాన కార్యాలయం ఉంది.
- అంతర్జాతీయ వాణిజ్యాన్ని ప్రోత్సహించడం ప్రధాన ఉద్దేశం.

యూఎన్ సెంటర్ ఫర్ హ్యూమన్ సెటిల్‌మెంట్

- దీని ప్రధాన కార్యాలయం నైరోబీలో ఉంది. ఇది 1978లో ఏర్పాటైంది.
- ప్రధాన ఉద్దేశం: ప్రభుత్వ పథకాల అమలుకు, మానవ ఆవాసాల ఏర్పాటుకు సాంకేతిక సహకారం అందించడం.

యూఎన్ ఇంటర్నేషనల్ రీసెర్చ్ అండ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ ఉమెన్

- దీని ప్రధాన కార్యాలయం డొమినికన్ రిపబ్లిక్‌లో నెలకొని ఉంది.
- ఇది 1979లో ఏర్పాటైంది.
- దీని ప్రధాన ఉద్దేశం: అభివృద్ధి ప్రక్రియలో మహిళల పాత్ర, ట్రైనింగ్‌లో సాయం అందించడం.

యూఎన్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్

- దీన్ని 1965లో ఏర్పాటు చేశారు. ప్రధాన కార్యాలయం న్యూయార్క్‌లో ఉంది.
- సామాజిక, ఆర్థికాభివృద్ధిలో తక్కువ అభివృద్ధి చెందిన దేశాలకు (ఎల్‌డీసీ) సాయం చేయడం దీని ప్రధాన ఉద్దేశం.

యూఎన్‌వో ప్రకటించిన అంతర్జాతీయ సంవత్సరాలు, దశాబ్దాలు

సంవత్సరం	ప్రకటించిన అంశం
1970	అంతర్జాతీయ విద్యా సంవత్సరం
1974	ప్రపంచ జనాభా సంవత్సరం
1975	అంతర్జాతీయ మహిళల సంవత్సరం
1986	అంతర్జాతీయ శాంతి సంవత్సరం
1990	అంతర్జాతీయ అక్షరాస్యత సంవత్సరం
2004	అంతర్జాతీయ వరి సంవత్సరం
2009	అంతర్జాతీయ ఖగోళ సంవత్సరం
2010	అంతర్జాతీయ జీవ వైవిధ్య సంవత్సరం
2023	చిరుధాన్యాలు
2024	అంతర్జాతీయ కామిలైడ్స్ సంవత్సరం
2025	అంతర్జాతీయ క్వాంటమ్ సైన్స్ అండ్ టెక్నాలజీ
2026	అంతర్జాతీయ రేంజ్‌ల్యాండ్స్ అండ్ పాస్టోరలిస్టులు

జీబీకే పబ్లికేషన్స్, హైదరాబాద్

విద్య, ఉద్యోగ సమాచారం

ఐఐసీటీలో...

సీఎస్ఐఆర్- ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 23
- **పోస్టులు:** టెక్నికల్ అసిస్టెంట్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఫిబ్రవరి 28
- **వెబ్‌సైట్:** https://www.iict.res.in

ఐఐటీ ధన్‌బాద్‌లో..

ధన్‌బాద్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)లో నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 10
- **పోస్టులు:** జూనియర్ సూపరింటెండెంట్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మార్చి 16
- **వెబ్‌సైట్:** https://nfr.iitism.ac.in

ఎన్ఐఎన్‌లో...

హైదరాబాద్ తార్నాకలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ (ఎన్ఐఎన్)లో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్‌లో భాగంగా కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 4
- **పోస్టులు:** అసిస్టెంట్ (అడ్మినిస్ట్రేషన్)
- **అర్హతలు:** మూడేండ్ల డిగ్రీతో పాటు కంప్యూటర్ నాలెడ్జ్ (ఎంఎస్ ఆఫీస్, పవర్ పాయింట్) కలిగి ఉండాలి.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **వెబ్‌సైట్:** www.nin.res.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్: కరెంట్ అఫైర్స్, జూ.ఇంటర్ మ్యాథ్స్ మోడల్ పేపర్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

'బ్లింక్‌ఇట్ అంబులెన్స్' సేవను ఏ నగరంలో ప్రారంభించారు?

గ్రూప్స్ ప్రత్యేకం
కరెంట్ అఫైర్స్

1. **బీహార్ 42వ గవర్నర్‌గా ఎవరు ప్రమాణస్వీకారం చేశారు?**
   1) రాజేంద్ర అర్లేకర్ 2) రామెన్ డేకా
   3) ఆరిఫ్ మహ్మద్ ఖాన్ 4) ఆచార్య దేవ్‌వ్రత్
2. **హోకాటో హొటోజే సెమా ఏ క్రీడతో సంబంధం ఉన్న వ్యక్తి?**
   1) జావెలిన్ త్రో 2) చెస్
   3) షాట్‌పుట్ 4) బాక్సింగ్
3. **భారత మొదటి పారాలింపిక్ బంగారు పతక విజేత 52 సంవత్సరాల తర్వాత అర్జున అవార్డు ఎవరు అందుకోనున్నారు?**
   1) నిశద్ కుమార్
   2) దేవేంద్ర జజారియా
   3) మురళికాంత్ రాజారాం పేట్కర్
   4) హోకాటో హొటోజే సెమా
4. **ఆస్తుల ఈ-వేలం కోసం వన్ స్టాప్ డెస్టినేషన్‌గా పని చేయడానికి పునరుద్ధరించిన పోర్టల్ 'బాంక్‌నెట్'. ఈ ప్లాట్‌ఫాంను ఆర్థిక మంత్రిత్వ శాఖలోని ఏ విభాగం ప్రారంభించింది?**
   1) డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ అఫైర్స్
   2) డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎక్స్‌పెండిచర్
   3) డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్
   4) డిపార్ట్‌మెంట్ ఆఫ్ రెవెన్యూ
5. **ప్రతిభా సత్పతికి సంబల్‌పూర్ విశ్వవిద్యాలయం కవిత్వానికి గాను గంగాధర్ జాతీయ అవార్డు 2023ను ప్రదానం చేయనుంది. ఆమె ఏ భాషకు సంబంధించిన కవయిత్రి?**
   1) బెంగాలీ 2) మరాఠీ
   3) ఒడియా 4) తమిళ్
6. **ఎన్ఆర్ఈ, ఎన్ఆర్‌వో ఖాతాల ప్రారంభాన్ని క్రమబద్ధీకరించడానికి ఎన్ఆర్ఐ కోసం టాబ్ ఆధారిత ఎండ్ టు ఎండ్ డిజిటల్ ఆన్ బోర్డింగ్ ప్రక్రియను ఏ బ్యాంకు ప్రారంభించింది?**
   1) హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్
   2) ఎస్బీఐ
   3) పంజాబ్ నేషనల్ బ్యాంక్
   4) ఐసీఐసీఐ బ్యాంక్
7. **2011-12 నుంచి 2022-23కి తోకు ధరల సూచిక బేస్ ఇయర్‌ను సవరించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్యవర్గానికి ఎవరు నాయకత్వం వహిస్తున్నారు?**
   1) రమేశ్ చంద్
   2) రాజీవ్ కుమార్
   3) బిబేక్ దేబ్రాయ్
   4) అరవింద్ పనగారియా
8. **మహిళ అధ్యాపకులను గౌరవించేందుకు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఏ రాష్ట్రం మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకొంది?**
   1) మహారాష్ట్ర 2) తెలంగాణ
   3) తమిళనాడు 4) కర్ణాటక
9. **భారత్ పే పేరెంట్ యూనిటీ ఎస్ఎఫ్‌బీలో ఎంత వాటాను 800 మిలియన్ల డాలర్లకు విక్రయించనుంది?**
   1) 35 శాతం 2) 20 శాతం
   3) 25 శాతం 4) 45 శాతం
10. **కేంద్ర మంత్రివర్గం భారత్, ఏ దేశం మధ్య బాస్మతియేతర వైట్ రైస్ వ్యాపారంపై అవగాహన ఒప్పందాన్ని ఆమోదించింది?**
    1) ఇండోనేషియా 2) మయన్మార్
    3) శ్రీలంక 4) చైనా
11. **విద్యార్థుల్లో 15 రోజుల పఠన ప్రచారాన్ని ఏ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది?**
    1) గుజరాత్ 2) మహారాష్ట్ర
    3) తమిళనాడు 4) పంజాబ్
12. **బ్లింక్‌ఇట్ తన 10 నిమిషాల అంబులెన్స్ సేవను ఇటీవల ఏ నగరంలో ప్రారంభించింది?**
    1) న్యూఢిల్లీ 2) ముంబయి
    3) గురుగ్రామ్ 4) బెంగళూరు
13. **మీరా భయందర్‌లో మహిళా పారిశ్రామిక వేత్తలకు సాధికారత కల్పించేందుకు ఎంబీఎంసీ ప్రారంభించిన కార్యక్రమం పేరు?**
    1) సఖి శక్తి
    2) ఫరల్ సఖి
    3) ఉద్యోగిని షయట
    4) ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్ మిషన్
14. **డీఆర్‌డీవో జనవరి 1న ఎన్నో వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకొంది?**
    1) 67 2) 65 3) 62 4) 66
15. **ప్రపంచ బ్రెయిలీ దినోత్సవాన్ని ఏటా ఎప్పుడు నిర్వహిస్తారు?**
    1) జనవరి 1 2) జనవరి 2
    3) జనవరి 3 4) జనవరి 4
16. **దేశీయ విమానాలతో విమానంలో వైఫై కనెక్టివిటీని అందించిన భారత్‌లోని మొదటి ఎయిర్‌లైన్ ఏది?**
    1) ఇండిగో 2) స్పైస్ జెట్
    3) ఎయిర్ ఇండియా
    4) గో ఫస్ట్
17. **కేంద్ర హోంమంత్రి అమిత్‌షా విడుదల చేసిన 'జమ్మూ కశ్మీర్ అండ్ లడఖ్ థ్రూ ది ఏజ్' పుస్తకానికి సంపాదకులు ఎవరు?**
    1) రామచంద్ర గుహ
    2) రాఘవేంద్ర తన్వర్
    3) రొమిలా థాపర్
    4) సతీష్ చంద్ర
18. **ప్రపంచ అంతర్ముఖ దినోత్సవాన్ని ఏటా ఎప్పుడు నిర్వహిస్తారు?**
    1) జనవరి 1 2) జనవరి 2
    3) జనవరి 3 4) జనవరి 4
19. **హిమాచల్ ప్రదేశ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌కు ఏ మాజీ ప్రధాని పేరు పెట్టారు?**
    1) అటల్ బిహారి వాజ్‌పేయి
    2) ఇందిరా గాంధీ
    3) డా. మన్మోహన్ సింగ్
    4) లాల్‌బహదూర్ శాస్త్రి
20. **వేస్, మీన్స్ అడ్వాన్స్‌లపై వడ్డీ రేటుకు సమానం?**
    1) బ్యాంక్ రేట్ 2) రెపోరేట్
    3) ఎస్ఎల్ఆర్ 4) సీఆర్ఆర్
21. **నాస్కామ్ ఫౌండేషన్ నూతన చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా ఎవరు నియమితులయ్యారు?**
    1) ప్రవీణ్ రాయ్ 2) ఆర్‌కే సింగ్
    3) హర్షవర్ధన్ అగర్వాల్
    4) జ్యోతి శర్మ
22. **క్యాబినెట్ నియామకాల కమిటీ ద్వారా ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా ఎవరు నియమితులయ్యారు?**
    1) అశుతోష్ అగ్నిహోత్రి
    2) అరవిందర్ సింగ్ సహాని
    3) అనిల్‌కుమార్ లాహోటి
    4) విక్రమ్ మిస్త్రీ

సమాధానాలు			
1.3	2.3	3.3	4.3
5.3	6.2	7.1	8.2
9.3	10.1	11.2	12.3
13.2	14.1	15.4	16.3
17.2	18.2	19.3	20.2
21.4	22.1		

1. **ఇటీవల గోల్డెన్ గ్లోబ్స్ అవార్డులో 'ది బూటాలిస్ట్' చలనచిత్రం డ్రామాలో ఉత్తమ పురుష నటుడి అవార్డును ఎవరు గెలుచుకున్నారు?**
   1) విన్ డీజిల్
   2) హగ్ జాక్‌మన్
   3) ఎండ్రీ బ్రాడి
   4) క్రిస్ హామ్స్‌వర్త్
2. **'షాహిద్ మథోసింగ్ హాత్ ఖర్చా' పథకాన్ని ప్రారంభించిన రాష్ట్రం?**
   1) ఒడిశా 2) జార్ఖండ్
   3) కర్ణాటక 4) హర్యానా
3. **భారతదేశపు మొదటి 'జనరేషన్ బీటా' శిశువు మిజోరంలోని ఏ ప్రదేశంలో జన్మించింది?**
   1) ఐజ్వాల్ 2) చాంపేయ్
   3) లంగ్లేయి 4) ఖ్వజాల్
4. **ఉక్కు పరిశ్రమ కోసం కేంద్ర ఉక్కు మంత్రి హెచ్‌డీ కుమారస్వామి ఏ పథకాలను ప్రారంభించనున్నారు?**
   1) పీఎల్ఐ స్కీమ్ 1.1
   2) పీఎల్ఐ స్కీమ్ 1.2
   3) పీఎల్ఐ స్కీమ్ 1.3
   4) పీఎల్ఐ స్కీమ్ 1.4
5. **67వ జాతీయ షూటింగ్ చాంపియన్‌షిప్ 2024 పురుషుల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఫైనల్స్‌లో ఎవరు గెలిచారు?**
   1) చిరాగ్ శర్మ
   2) ఆకాశ్ భరద్వాజ్
   3) వరుణ్ తోమర్
   4) ప్రద్యుమ్న్ సింగ్
6. **భారతీయ రైల్వేలో కొత్తగా ప్రతిపాదించిన 69వ రైల్వే డివిజన్‌కు ఏ నగరం ప్రధాన కార్యాలయంగా ఉంటుంది?**
   1) ఫిరోజ్‌పూర్ 2) జమ్మూ
   3) శ్రీనగర్ 4) పఠాన్‌కోట్
7. **2025, జనవరిలో భారత క్రికెట్ కంట్రోల్ బోర్డులో ప్రభతేజ్ సింగ్ భాటియా ఏ స్థానానికి నియమితులయ్యారు?**
   1) చీఫ్ సెక్రటరీ
   2) జాయింట్ సెక్రటరీ
   3) ట్రెజరర్
   4) ప్రెసిడెంట్
8. **పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్ ఎంఎస్ఎంఈ రంగానికి తక్షణ రుణ పథకాన్ని ప్రారంభించనుంది. గరిష్ఠ రుణ మొత్తం ఎంత?**
   1) రూ.10 లక్షలు
   2) రూ.15 లక్షలు
   3) రూ.20 లక్షలు
   4) రూ.25 లక్షలు
9. **ప్రవాసీ భారతీయ దివస్ కన్వెన్షన్ 18వ ఎడిషన్ 2025లో ఏ నగరంలో జరిగింది?**
   1) భువనేశ్వర్ 2) ముంబయి
   3) న్యూఢిల్లీ 4) కోల్‌కతా
10. **గత డిసెంబర్‌లో కురిసిన అకాల వర్షాన్ని ప్రకృతి వైపరీత్యంగా ఏ రాష్ట్రం ప్రకటించింది?**
    1) పశ్చిమబెంగాల్ 2) కేరళ
    3) గోవా 4) ఒడిశా
11. **'లాజిస్టిక్ ఈజ్ ఎక్రాస్ డిఫరెంట్ స్టేట్స్ 2024' నివేదికకు సంబంధించి సరైన స్టేట్‌మెంట్‌లను గుర్తించండి.**
    ఎ. చండీగఢ్, ఢిల్లీ కేంద్రపాలిత ప్రాంతాల సమూహంలో అచీవర్స్‌గా వర్గీకరించారు
    బి. ఈశాన్య సమూహంలో మణిపూర్ ఒక ఆశయకర్త
    1) ఎ 2) బి
    3) ఎ, బి 4) ఏదీకాదు
12. **ప్రెసిడెన్షియల్ మెడల్ ఆఫ్ ఫ్రీడమ్ ఏ దేశ అత్యున్నత పౌర గౌరవం?**
    1) కెనడా 2) అమెరికా
    3) ఆస్ట్రేలియా 4) యూకే
13. **వరుణ వ్యాయామానికి సంబంధించి తప్పు ప్రకటనలను గుర్తించండి.**
    ఎ. ఇది భారత్, ఫ్రాన్స్ మధ్య 2001 నుంచి నిర్వహిస్తున్న ద్వైపాక్షిక నౌకాదళ వ్యాయామం
    బి. వరుణ వ్యాయామం 2024 ఎడిషన్ మధ్యదరా సముద్రంలో జరిగింది
    1) ఎ 2) బి
    3) ఎ, బి 4) ఎ, బి కాదు

సమాధానాలు			
1. 3	2. 1	3. 1	4. 1
5. 3	6. 2	7. 3	8. 4
9. 1	10. 4	11. 3	12. 2
13. 4			

1. **భారత అంతరిక్ష పరిశోధన సంస్థ తదుపరి చైర్మన్‌గా ఎవరు ఎంపికయ్యారు?**
   1) డా. వీ నారాయణ్
   2) డా. కె.శివమ్
   3) డా. కలైసెల్వీ
   4) డా. పరమేశ్వరరావు
2. **అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాకు నూతన అధ్యక్షుడిగా ఎవరు నియమితులయ్యారు?**
   1) జగదీశ్ బిష్ణోయ్
   2) శక్తి సింగ్
   3) బహదుర్ సింగ్ సాగో
   4) సోమ బిశ్వాస్
3. **పంచాయత్ సే పార్లమెంట్ 2.0 కార్యక్రమం ఏ గిరిజన నాయకుడి 150వ జయంతిని గుర్తు చేస్తుంది?**
   1) బిర్సాముండా
   2) రాణి దుర్గావతి
   3) తిరోత్ సింగ్
   4) లక్ష్మణ్ నాయక్
4. **ఏ రాష్ట్రంలోని ఎన్‌హెచ్-44లో రూ.224.44 కోట్లతో నిర్మించిన 2.35 కి.మీ బనిహాల్ బైపాస్‌ను పూర్తి చేసినట్లు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి ప్రకటించారు?**
   1) సిక్కిం 2) అసోం
   3) జమ్మూ కశ్మీర్
   4) హిమాచల్ ప్రదేశ్
5. **సశక్త్ బేటీ, ఈ-దృష్టి కార్యక్రమాలను ఏ మంత్రిత్వ శాఖ ప్రారంభించింది?**
   1) మినిస్ట్రీ ఆఫ్ హోం అఫైర్స్
   2) మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్
   3) మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్
   4) మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్
6. **కొటక్ మహీంద్రా బ్యాంక్ ఏవీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, క్యాపిటల్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌లలో 9.5 శాతం వరకు వాటాను పొందేందుకు ఏ బ్యాంక్ ఆర్బీఐ అనుమతిని పొందింది?**
   1) ఐసీఐసీఐ బ్యాంక్
   2) ఎస్బీఐ
   3) యాక్సిస్ బ్యాంక్
   4) హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్
7. **పోఖ్రాన్-1 కు చేసిన కృషికి డాక్టర్ రాజగోపాల చిదంబరం 1975లో ఏ ప్రతిష్ఠాత్మక అవార్డును అందుకున్నారు?**
   1) పద్మ భూషణ్
   2) భారతరత్న 3) పద్మశ్రీ
   4) పద్మ విభూషణ్
8. **గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ప్రకారం ప్రపంచంలో అత్యంత వృద్ధ వ్యక్తి టోమికో ఇటుకా 116 సంవత్సరాల వయస్సులో మరణించారు. టోమికో ఇటుకా జాతీయత ఏమిటి?**
   1) చైనీస్